GVMC E-Newsletter

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - August 2018*



**Honble Chief Minister N.Chandra Babu Naidu Laying foundation for Smart Cities Project & Inaugurating Children's park with all abilities Under Smart City Mission.**



## హల్కా ఫీచర్ ఫిల్మ్ ట్రయలర్, పోస్టర్, మ్యూజిక్ ఆవిష్కరించిన కేంద్ర మున్సిపల్ శాఖామాత్యులు హరదీప్ సింగ్ పురి

:- కేంద్ర మున్సిపల్ పట్టణ అఫైర్స్ శాఖామాత్యులు హరదీప్ సింగ్ పురి  స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫీచర్ ఫిల్మ్ "హాల్కా" ట్రైలర్, పోస్టర్, సంగీతాన్ని సోమవారం న్యూఢిల్లీ ఎన్.యం.డి.సి కన్వెన్షన్ సెంటర్‌లో ఆవిష్కరించారు.

హల్కా (లైట్) చిత్రాన్ని నీలామాధబ్ పండా దర్శకత్వం వహిస్తున్నారు. ఒక కుర్రాడు హీరోగా "దిబోయ్ దట్ బికం ఏ హీరో " గా ఓడిఎఫ్ సాధించడం చిత్ర సందేశం. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తిలకించేలా ప్రసారం చేశారు.

అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, డిప్యూటి డి.ఇ.ఓ బి.లక్ష్మినరస, ఉపాధ్యాయ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.17.40 కొట్లతో టౌన్ కొత్తరోడ్, గాజువాకలో క్లోజ్డ్ కంపేక్ట్ సిస్టమ్స్ ఏర్పాటు

- కమిషనర్ హరినారాయణన్

- బహిరంగంగా చెత్త నిల్వ లేకుండా చర్యలు
- డిశంబరు 18 లోగా పూర్తి చేయడం లక్ష్యం
- గాజువాక, టౌన్ కొత్తరోడ్ చెత్త బదిలీ కేంద్రాల సందర్శన
- సేకరించిన చెత్తను క్లోజ్డ్ కంపేక్టర్స్‌లో
- చెత్తను సాలిడ్ పీసెస్‌గా మార్పు
- చెత్త సమస్యకు, దుర్గంధానికి సెలవ్

- జివియంసి పరిధిలోని గాజువాక, టౌన్ కొత్తరోడ్లలో రూ.17.40 కోట్లతో ఏర్పాటు చేయనున్న కంపేక్ట్ సిస్టమ్స్ పనులు ప్రారంబించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా గాజువాక, టౌన్ కొత్తరోడ్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు. క్లోజ్డ్ కంపెక్ట్ సిస్టం ఏర్పాటు ద్వారా బహిరంగంగా చెత్త నిల్వ లేకుండా చూడడానికి దోహద పడతుందని అభిప్రాయపడ్డారు. పనులను ప్రారంభించి డిశంబరు నెలాఖరు నాటికి పనులు  పూర్తి చేయాలని కోరారు. చెత్తను సాలిడ్ పీసెస్‌గా మార్చడం ద్వారా చెత్త సమస్యకు, దుర్గంధానికి సెలవని పేర్కోన్నారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్ డా.సీపాన జయరాం, జోనల్ కమిషనర్లు వి.చక్రధరరావు, బి.చిట్టిబాబు, ఇ.ఇ మెకానికల్ రాయలబాబు, ఏసిపి డి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రామక్రిష్ణా రైతుబజార్, ఇసుకకొండ పనులను వేగవంతం చేయండి

- కమిషనర్ హరినారాయణన్

- నగరంలో గురువారం కమిషనర్ సుడిగాలి పర్యటన
- క్వీన్ మేరీస్ స్కూల్, కళ్యాణమండపాలు, రామక్రిష్ణా రైతుబజార్, ఇసుకకొండ పనుల పరిశీలన

## డెంగ్యూ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కమిషనర్ హరినారాయణన్

- రెండవ జోన్ 12వ వార్డులో పర్యటన
- వ్యాధిగ్రస్తుని పరామర్శించిన కమిషనర్
- అప్రమత్తత, సకాలంలో చికిత్స ద్వారా కోలుకోవచ్చు
- డెంగీ లార్వాలపై స్థానికులకు అవగాహన ప్రదర్శన
- ఇంటిలోని నీటిని వారానికి ఒకసారి పారబోసి డ్రైడే పాటించండి
- పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు దోహదపడాలి
- రహదారి మార్జిన్లు, డ్రెయిన్లు క్లియర్ చేయండి

- డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన లో భాగంగా రెండవజోన్ 12వ వార్డు జగ్గారావు బ్రిడ్జి అక్కయ్యపాలెం లలితానగర్ ప్రాంతాలలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లలితానగర్‌లోని లక్ష్మి నరసింహ ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్న యువకుడు డెంగ్యూ బారిన పడికోలుకొన్నారు. వ్యాధిగ్రస్తుని ఇంటికి వెళ్ళి, పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోన్నారు. అక్కడే దోమల వ్యాప్తి, లార్వాలపై ప్రదర్శన ఏర్పాటు గావించి స్థానికులను చైతన్యవంతం చేశారు. ప్రతి ఒక్కరు ఇంటిలో నీటిని వారానికి ఒకసారి పారబోసి, డ్రైడే పాటించడం ద్వారా డెంగ్యూ దోమలను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు దోహదపడాలని అభిలషించారు.

పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, రహదారి మార్జిన్లు, డ్రెయిన్లు క్లియర్ చేయడం ద్వారా పరిశుభ్రతకు దోహదపడాలని పేర్కొన్నారు.

తోలుత జగ్గారావు బ్రిడ్జి, కాలువ, షాపుల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

పర్యటనలో రెండవజోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, డి.ఇ శ్రీనివాస్, ఏసిపి నాయుడు, ఏ.ఇ లు నాయుడు, శానిటరీ సూపర్‌వైజర్ భూషణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాండురంగ, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గోన్నారు.




**<u>సమస్యల పరిష్కార వేదికగా వార్డు సందర్శన</u>**

- కమిషనర్ హరినారాయణన్

- మూడవ జోన్ 24వ వార్డులో పర్యటన, సమావేశం
- ఆ పన్నులకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు
- పాఠశాల సందర్శన - పునరుద్ధరించాలని ఆదేశం

- ప్రజల సమస్యల పరిష్కార వేదికగా వార్డు సందర్శన కార్యక్రమంగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మూడవజోన్ 24వ వార్డులో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించి వార్డులో పర్యటించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు. పాఠశాలను అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఆ పన్నులకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పనితీరుకు ఆయన అభినందించారు. వార్డులో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకొన్నారు. స్పెషల్ ఆఫీసర్ పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, జోనల్ కమిషనర్ బి.చిట్టిబాబు, ఏసిపి సత్యనారాయణ ఇ.ఇ కేశవరెడ్డి, డి.ఇ రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి చర్యలు

- విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు
పి.విష్ణుకుమార్ రాజు

- జివియంసి నాల్గవజోన్ 32వ వార్డుకు చెందిన నందగిరినగర్ వాసుల రహదారి, కాలువల సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. రహదారి కాలువ సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు జివియంసి కమిషనర్ హరినారాయణన్ సిబ్బందితో కలసి సోమవారం సందర్శించారు.

ఈ సందర్భంగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. ప్లాన్ కాపీని ఏసిపి మధుసూదన్‌కు అందజేయాలని ఆదేశించారు. ప్లాన్ పరిశీలించి వాస్తవ పరిస్థితి తెలియజేయాలని కోరారు.

పర్యటనలో యస్.ఇ వేణుగోపాల్, జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఇ.ఇ నరసింహారావు, ఏసిపి మధుసూదనరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారులు, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- కమిషనర్ హరినారాయణన్

- పి.యం.పాలెం కార్‌షెడ్ కూడలి వద్ద గ్రావెల్ రోడ్ నిర్మించండి
- త్రాగునీటి పైపులైన్‌ను అమృత్ పథకంలో ఏర్పాటు చేయండి
- పొదలు తొలగించండి
- అపారిశుధ్యానికి కనకమహాలక్ష్మి ఫౌండరీ వర్క్‌కు రెండు వేలు జరిమానా
- ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడండి
- మాస్టర్ ప్లాన్ రోడ్ లోపాలు సరిదిద్దండి
- ఆర్.టి.సి కాలనీలో రహదారి, డ్రెయిన్‌ల ఏర్పాటు
- పార్కులోని పొదలు తొలగించి వినియోగంలోకి తెండి

## ఇండోర్ తరహాలో ఘనవ్యర్థాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించండి

- కమిషనర్ హరినారాయణన్

- మరింత అంకితభావంతో కృషి చేసి ఆశించిన లక్ష్యం నెరవేర్చండి
- ప్రజలు, అధికారులు, సిబ్బంది ఆలోచనా విధానం మారాలి.
- 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు అమలు చేద్దాం
- శతశాతం డోర్-టు-డోర్ చెత్త సేకరణ, సోర్స్ సెగ్రిగేషన్ నిర్వహించండి
- కంపోస్టింగ్, ఓడిఎఫ్ ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధన
- ప్రణాళికా బద్ధంగా ఘనవ్యర్థాలు నిర్వహిద్దాం
- జోన్లు, వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించి అమలు
- వారం రోజులలోగా వివరాలు, కార్యాచరణ రూపొందించండి
- నైట్ స్వీపింగ్, నిరంతర బీచ్ క్లీనింగ్ ద్వారా స్వచ్ఛ విశాఖ



**<u>కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.63,500 వితరణ</u>**

- కమిషనర్ హరినారాయణన్

· కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.63,500 (అరవై మూడువేల అయిదువందల రూపాయలు) జివియంసి జోన్-3 యుసిడి అధికారులు, సిబ్బంది మరియు 19, 20, 23, 24, 25, 26 వార్డుల కు చెందిన స్వయం సహాయ సంఘాలు అందజేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పి.డి యుసిడి డి.శ్రీనివాసన్ కమిషనర్ హరినారాయణన్‌కు చెక్కును బుధవారం అందజేశారు. దానిలో నగదుగా రూ.37,500 కాగా 26వేల రూపాయలను చెక్కు రూపంలో అందజేసినట్లు పేర్కొన్నారు.

**<u>ఎన్.టి.పి.సి లో ఫస్ట్ ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుపై అభినందన</u>**

- జివియంసి కమిషనర్ హరినారాయణన్

- సింహాద్రి థర్మల్ పవర్ స్టేషన్ రూపొందించిన ఫస్ట్ ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ ను జివియంసి కమిషనర్ హరినారాయణన్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్.టి.పి.సి ని ఈ సందర్భంగా అభినందించారు. సింహాద్రి ఇంజనీరింగ్ బృందం ఛార్జింగ్ స్టేషన్ డిజైన్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. పార్కింగ్ బేలు, లైటింగ్, పవర్ సప్లయి మరియు వైఫై ఆటోమేటిక్‌గా మోనిటరింగ్ చేయడంతో బాటు సిసి టి.వి సర్వయిలెన్స్ ఫెసిలిటీ ఉన్నట్లు వివరించారు. ఒకేసారి మూడు ఎలక్ట్రికల్ వెహికల్స్ ఛార్జింగ్ చేసే సదుపాయం ఉన్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను ప్రోత్సహించడానికి ఎన్.టి.పి.సి దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. ఇ-మొబిలిటీ ని ప్రోత్సహించడానికి ఛార్జింగ్ స్టేషన్ ఉపకరిస్తుందని వెల్లడించారు. ఎన్.టి.పి.సి సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ అరుప్‌రతన్ మైతి, జనరల్ మేనేజర్ (టెక్నికల్ సర్వీసులు) మిస్ సరోజ్ చెల్లూరి, జి.యం(ఓ అండ్ యం) ఏ.సి.సాహూ, ఎన్.టి.పి.సి ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాజువాక సమగ్రఅభివృద్ధికి చర్యలు

- కమిషనర్ హరినారాయణన్

- గాజువాక ఎమ్మెల్యే పి.శ్రీనివాసరావుతో క్షేత్ర పర్యటన
- సమస్యలు వివరించిన శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు
- రహదారులు, కాలువలు అభివృద్ధి చేయండి
- పార్కుల ఏర్పాటు, ఆట స్థలాల అభివృద్ధి చేయండి
- 60 అడుగుల రోడ్, 100 అడుగుల రోడ్, హైస్కూల్ రోడ్ల సందర్శన
- జోనల్ కార్యాలయంలో ఫిర్యాదులు, విజ్ఞప్తుల స్వీకరణ

- గాజువాక జోన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు జివియంసి కమిషనర్ హరినరాయణన్ పేర్కొన్నారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో కలసి సోమవారం పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రహదారుల విస్తరణ, కాలువల ఏర్పాటు, పార్కుల ఏర్పాటు, అభివృద్ధి, ఆటస్థలాల అభివృద్ధికి చొరవ చూపాలని కమిషనర్‌ను కోరారు. రహదారి విస్తరణ కోసం స్థలాలను కొలిచి వివరాలు నమోదు చేశారు. స్థానికులు ముందుకు వస్తే తప్పనిసరిగా రహదారి వెడల్పు కార్యక్రమం చేపడతామని లేకుంటే ప్రస్తుత రోడ్లనే మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి టింబర్ డిపో ఏరియా, 60 అడుగుల రోడ్, వుడా కాలనీ, గోపాల రెడ్డి జంక్షన్, పాత గాజువాక, జగ్గుజంక్షన్, కణితిరోడ్, వినాయకనగర్, దర్గా సెంటర్, బి.సి రోడ్ జంక్షన్, జాగృతి కోచింగ్ సెంటర్, హైస్కూల్ రోడ్ వడ్లపూడి ఆర్.హెచ్.కాలనీ, సిద్ధార్థనగర్ లలో పర్యటించి పలుసూచనలు చేశారు. శాసనసభ్యులు స్థానిక సమస్యలు వివరించి పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, యస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ వేణుగోపాల్, రాజారావు, ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళ భాస్కరరావు, ఏసిపి శ్రీదేవి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం జోనల్ కార్యాలయంలో శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో బాటు కమిషనర్ ఫిర్యాదులు, విజ్ఞప్తులు స్వీకరించారు.

## కేరళ వరద బాధితులకు జివియంసి సిబ్బంది రూ.42 లక్షలు వితరణ

- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, ఆగష్టు 23 :- ఇటీవల కురిసిన భారీవర్షాలకు, వరదలకు కకావికలమైన కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.42 లక్షల చెక్కును ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు జివియంసి కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హరినారాయణన్, జివియంసి సిబ్బందిని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అభినందించారు.

## శానిటేషన్ స్థాయిని పెంపొందించండి

- కమిషనర్ హరినారాయణన్

- చెత్త రహిత నగరంగా విశాఖ నగరం
- డ్రెయిన్ క్లీనింగ్, రోడ్ స్వీపింగ్ పై ప్రత్యేక శ్రద్ధ
- వార్డు ఆఫీసు, పరిసరాలను పరిశుభ్రపరచండి
- ప్రజలు కాలువలు, గెడ్డలలో చెత్త వేయవద్దు
- ఇంటింటి నుండి చెత్త సేకరణ సమర్ధంగా నిర్వహించండి
- సమయపాలన- అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి
- శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు నెల జీతం అపివేతకు ఆదేశాలు
- ప్రజారోగ్యానికి భంగం, ఫుట్‌పాత్ ఆక్రమదారులకు భారీగా జరిమాన
- స్వచ్ఛ సర్వేక్షణ్ -2019 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- నగరంలో శానిటేషన్ స్థాయిని పెంపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా రెండవజోన్ 13వ వార్డులో బుధవారం పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. డ్రెయిన్లను సక్రమంగా క్లీన్ చేయడం ద్వారా మురుగు నిల్వ లేకుండా చూడాలని కోరారు. రోడ్ స్వీపింగ్, రోడ్ మార్జిన్స్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తొలుత 13వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. వార్డు ఆఫీసు, పరిసరాలను శుభ్రపరచాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యంను ఆదేశించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాలువలు, గెడ్డలలో చెత్తను వేయరాదని పిలుపునిచ్చారు. శానిటరీ సిబ్బంది ఇంటింటి నుండి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వర్తించడం ద్వారా స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని అభిప్రాయపడ్డారు.

**శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు నెల జీతం అపివేత :** 13వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యంకు నెలరోజుల జీతం అపివేయాలని కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్యం మెరుగుపరిచేవరకు జీతం విడుదల చేయరాదని పేర్కొన్నారు.

**ప్రజారోగ్యానికి భంగం, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలకు భారీ జరిమాన :** సీతం పేట దుర్గాగణపతి టెంపుల్ అనుకోని, ఎదురుగానున్న చికెన్‌సెంటర్లు, హెూటల్స్, ఫుట్‌పాత్ ఆక్రమించిన ఐదుగురికి రూ.5000/- చొప్పున, మరో రెండు షాపులవారికి రూ.2000/- చొప్పున భారీగా జరిమాన విధించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఏసిపి నాయుడు, యస్.ఐ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి స్వంత పక్కా గృహాలు ఏర్పాటు

- ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు (గణబాబు)

- రాజీవ్‌నగర్, ముత్యమాంబ కాలనీలలో గృహాలకు శంకుస్థాపన
- 43వ వార్డులో 900 గృహాలు నిర్మాణం
- 2022 నాటికి అర్హులందరికీ గృహాలు
- షియర్‌వాల్ టెక్నాలజీ తో నాణ్యమైన గృహాలు
- కాలనీలకు అన్ని రకాల మౌళిక సదుపాయలు
- అపార్ట్‌మెంట్ల తరహాలో నిర్మాణం
- సంక్రాంతీ నాటికి పూర్తి చేయాలని అభిలాష
- ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం, చంద్రన్న భీమా, చంద్రన్న కానుక

:- అర్హులందరికీ స్వంత పక్కా గృహాలు ఏర్పాటు చేయనున్నట్లు పశ్చిమ నియోజికవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. నాలుగవ జోన్ 43వ వార్డులో సుమారు 900 గృహాలను 9 బ్లాకులలో షేర్‌వాల్ టెక్నాలజీ పద్ధతిలో నిర్మించడానికి శుక్రవారం భూమి పూజ (శంకుస్థాపన) గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌నగర్, ముత్యమాంబ కాలనీలలోని పేదలకు పక్కా గృహాలు నిర్మించడం లక్ష్యంగా పేర్కొన్నారు. గృహాలను టాటా సంస్థ, ఏపిటిడ్కో సంస్థల పర్యవేక్షణలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. అన్ని సమస్యలను పరిష్కరించుకొని, జివియంసి కమిషనర్ ఆధ్వర్యంలో నిర్మించుకోవడానికి దోహదపడినట్లు వివరించారు. కాలనీలలో అన్ని రకాల మౌళికసదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

జి+3 అపార్ట్‌మెంట్ల తరహాలో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా 33 రకాల పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నారని, చంద్రన్న భీమా ద్వారా ఎవరైనా ఇంటి యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5000/- దహన సంస్కారాలకు, భీమా సొమ్ము పదిరోజుల్లో బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నారని వివరించారు. పేద మహిళల వివాహాలకు, చంద్రన్న కానుక, యస్.హెచ్.జిలకు పదివేల రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్లమ్ ఏరియాలలో అపార్ట్‌మెంట్స్ తరహా గృహాలను నిర్మించడం, స్వంత స్థలంలో కట్టుకొనే వారికి రూ.2.50 లక్షల సబ్సిడి అందజేయడం జరుగుతోందని వెల్లడించారు.

ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులతో అందరం అభివృద్ధి పథంలో నడవడానికి ప్రణాళికలు రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు.

కార్యక్రమానికి యుసిడిపి.డి డి.శ్రీనివాసన్, అధ్యక్షతవహించి కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.



## విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి
- జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ

రిటైర్ అవుతున్న వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 6 మందిని శుక్రవారం ఆయన అబినందించి సన్మానించారు. అందరి విశ్రాంతజీవితం ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in